# నైపుణ్యంతోనే మహిళల్లో ఆర్థిక సుస్థిరత

సిద్దిపేట అర్బన్, వర్గల్, న్యూస్‌టుడే: నైపుణ్యంతోనే గ్రామీణ మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును సమర్థంగా నిర్మించుకోగలుగుతారని ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్ తెలిపారు. నారాయణరావుపేటలో వినియోగదారులు, రైతులు, మహిళలకు బుధవారం యూనియన్ బ్యాంకు




లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్‌కుమార్

ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తులు ఓటీపీలు అడిగితే చెప్పొద్దని, అనవసరమైన లింకులు తెరవద్దని సూచించారు. వినియోగంలో లేని ఖాతాలను రద్దు చేసుకోవాలని లేదంటే దుర్వినియోగమయ్యే ప్రమాదం ఉందన్నారు. బ్యాంకర్లు సమస్యలు సృష్టిస్తే ఫిర్యాదుల పెట్టెలో ఉత్తరం రాసి వేయాలని, సమస్య తీవ్రతను బట్టి అంబుడ్స్‌మెన్‌ను సైతం కలవచ్చని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. జీఎం సుప్రభాత్, అసిస్టెంట్ మేనేజర్ గోమతి, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, బ్రాంచి మేనేజర్ మహేందర్ పాల్గొన్నారు. వర్గల్ మండలంలోని గౌరారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతా అవగాహన సదస్సు నిర్వహించగా ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయికుమార్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు